# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 27.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 263 ॥ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


అమావాస్య

గురువారం, సూర్యోదయం: 6-36, సూర్యాస్తమయం: 6-22. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి ఉదయం 8-55 వరకు, తదుపరి అమావాస్య మర్నాడు ఉదయం 6-14 వరకు. నక్షత్రం: ధనిష్ఠ పగలు 3-44 వరకు. వర్జ్యం: రాత్రి 10-18 నుంచి రాత్రి 11-46 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-31 నుంచి ఉదయం 11-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: లేదు.

## 44 కోట్లు కడితే అమెరికా పౌరసత్వం




- సంపన్న వలసదారులకు గోల్డ్ కార్డ్
- కోటి కార్డులు అమ్ముతాం: ట్రంప్
- ఈబీ -5 స్థానంలో కొత్త పథకం
- సామాన్య ఎన్ఆర్ఐల ఆశలపై నీళ్లు

› 8

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

వినతులు సరే.. వీటి సంగతేంది?



బుధవారం ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసిన సందర్భంగా మోదీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

# మోదీ ఝలక్.. సీఎం షాక్!

## నోట్ ఇచ్చి మరీ నిలదీసిన ప్రధాని.. అవాక్కైన రేవంత్

- పీఎంతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డికి వింత అనుభవం
- వినతిపత్రంతో ప్రధాని వద్దకు వెళ్లిన ముఖ్యమంత్రి
- 9 అంశాలపై ఆయనకే రివర్స్ నోట్ అందించిన మోదీ
- రాష్ట్రం వద్ద పెండింగ్ ఉన్న అంశాల సంగతేందని ప్రశ్న
- సరే సార్.. చూస్తానంటూ వెనుదిరిగిన ముఖ్యమంత్రి
- ఓ సీఎంతో సమావేశం సందర్భంగా ప్రధాని ఇలా రివర్స్‌నోట్ ఇవ్వడం తొలిసారి అంటున్న విశ్లేషకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 26(నమస్తే తెలంగాణ): ప్రధాని మోదీని కలిసేందుకు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వింత అనుభవం ఎదురైంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానికి వినతిపత్రం అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డికి రివర్స్‌నోట్ అందింది. మీ వినతుల సంగతి సరే, కేంద్ర పథకాలకు సంబంధించి రాష్ట్రం వద్ద ఉన్న పెండింగ్ పనులు, నిధుల సంగతేమిటని ప్రధాని మోదీ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న తొమ్మిది అంశాలకు సంబంధించిన నిధులపై ప్రత్యేకంగా నోట్ తయారుచేయించి మరీ ఆ జాబితాను సీఎం రేవంత్‌రెడ్డి ముందుపెట్టారు. ముందు వీటిని 6వ పేజీలో

### నా పాలన అద్భుతం!

- మంత్రులంతా సమర్థంగా పనిచేస్తున్నరు › 6
- ప్రధానమంత్రితో కులగణనపై ప్రస్తావించలేదు
- క్యాబినెట్ విస్తరణ ఉంటదని చెప్పలేదు: రేవంత్

### రేవంత్‌ను నమ్మని ఏఐసీసీ

మోదీని కలిసిన ప్రతీసారి తోడుగా ఓ నేత › 6

### పోలీసులది ఓ మాట.. సీఎంది మరోమాట

సంబంధమే లేకున్నా కేటీఆర్‌ను బద్నాం చేసే కుట్ర

లాయర్ సంజీవరెడ్డి, రాజలింగం, కేదార్ మరణాలను అంటగట్టేలా ఢిల్లీలో వ్యాఖ్యలు › 6

# ఆశలు ఆవిరేనా!

## టన్నెల్ ప్రమాదం జరిగి 5 రోజులు.. ఇప్పటికీ లభించని కార్మికుల ఆచూకీ

## పూర్తిగా మూసుకుపోయిన సొరంగం.. ముందుకు సాగని సహాయ చర్యలు

- 15 ఫీట్ల ఎత్తువరకు నిండిపోయిన మట్టిదిబ్బలు
- టన్నెల్‌లో 200 మీటర్ల దూరం అంతా బురద
- 2 కిలోమీటర్ల పొడవునా ప్రతికూల పరిస్థితులు
- కన్వేయర్ బెల్ట్ తొలగింపుతో కొంత స్పష్టత

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ సొరంగంలో పరిస్థితి అత్యంత భయానకంగా ఉంది. లోపలికి వెళ్లి వచ్చిన సహాయ బృందాలు చెప్తున్న వివరాలు నివ్వెరపోయేలా ఉన్నాయి. పైకప్పు కూలిపోవడం, భారీగా నీరు, బురదతో ప్రమాదకరమైన పరిస్థితి నెలకొన్నది. బుధవారం సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌తోపాటు మార్కోస్, ర్యాట్ మైనర్స్ టీమ్ తీవ్రంగా శ్రమించాయి. ఎట్టకేలకు 14వ కిలోమీటర్ సమీపంలోకి చేరుకున్నాయి. 13.5 కిలోమీటర్ల వద్ద పూర్తిగా ధ్వంసమైన టీబీఎన్ మిషన్ కన్వేయర్ బెల్టు, ఆక్సిజన్ ట్యూబ్, శిథిలాలను తొలగించడంతో కనిపించిన దృశ్యం చూసి అవాక్కయ్యారు. సొరంగం మొత్తం మూసుకుపోవడంతోపాటు 15 మీటర్ల ఎత్తు బురద పేరుకుపోయింది. పైకప్పు ఊడిపడడంతో టీబీఎం మిషన్ ముందుభాగం ధ్వంసమై వెనుకభాగం తన్నుకువచ్చింది. పైకప్పు 2వ పేజీలో



శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగంలో మట్టిదిబ్బలు కూలిపడి పూర్తిగా మూసుకుపోయిన టన్నెల్ ప్రధానమార్గమిది. పూడిక ప్రాంతాన్ని దాటుకుని లోపలికి వెళ్లే మార్గం కోసం అన్వేషిస్తున్న సహాయ బృందాల సభ్యులు

### రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తం › 2

- కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొస్తాం
- సహాయ చర్యలు చివరిదశకు చేరుకున్నాయి
- ప్లాస్మా, గ్యాస్ కట్టర్లతో టీబీఎం కట్ చేయిస్తాం
- టన్నెల్ వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలు
- కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబాలు
- తమకెవరూ సమాచారమివ్వట్లేదని తీవ్ర ఆవేదన

### బాకీలు కట్టి బాటలేసింది బీఆర్ఎస్ › 3

- పదేండ్లు ఎస్ఎల్‌బీసీ పనులు చేయలేదన్న రేవంత్
- పరికరాలు తుప్పపట్టడం వల్లే సొరంగం కూలిందట
- బీఆర్ఎస్‌పై నెపం మోపేందుకు సీఎం ఆపసోపాలు
- కాంట్రాక్టర్ సతాయించినా ప్రాజెక్టుపై కేసీఆర్ శ్రద్ధ
- సవాళ్లను అధిగమించి 11.48 కి.మీ. పనులు పూర్తి
- ప్రమాదాల్లేకుండా టన్నెల్‌లో పనులు ముందుకు

# మాకు నచ్చినట్టు మార్చండి!

## కాంగ్రెస్‌కు అనుకూలంగా కొత్త అట్లాస్!

- కేసీఆర్ పాలనాదక్షతను చాటిన తాజా గణాంక నివేదిక
- రద్దు చేసి కొత్తగా రూపొందించాలని సీఎంవో ఆదేశాలు
- తాజా నివేదికను రూపొందించిన అధికారులపై చర్యలు
- రాజకీయ కక్ష సాధింపులో ఉద్యోగులను బలి పెడ్తరా?
- సీఎం తీరుపై భగ్గుమంటున్న ఉద్యోగ సంఘాల నేతలు

తమ చరిత్రను తామే రాసుకుంటున్న రేవంత్‌రెడ్డి సర్కారు



రాష్ట్ర గణాంక నివేదికను ఇటీవల విడుదల చేసిన సందర్భంగా అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి

పదేండ్ల కేసీఆర్ పాలనా ప్రగతిని వక్రీకరించనున్నారా? అభివృద్ధి లెక్కలను తారుమారు చేయనున్నారా? తెలంగాణ ఆర్థిక చరిత్రను తిరగరాయనున్నారా? బీఆర్ఎస్ పాలనలో ప్రగతి కొత్త పుంతలు తొక్కినట్టు చాటిన గణాంక నివేదిక-2024ను రద్దు చేయనున్నారా? ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసినట్టు చెప్పబోతున్నారా? అంటే అవుననే అంటున్నాయి ప్రభుత్వ వర్గాలు. గతవారం విడుదల చేసిన అట్లాస్‌ను రద్దు చేసిన ప్రభుత్వం.. తమకు అనుగుణంగా నివేదికను మార్చాలని ఒత్తిడి తెస్తున్నది.

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): పదేండ్ల కేసీఆర్ పాలనా ప్రగతి వివరాలు పొందపర్చకుండా శాఖల వారీగా వివరాలు లేకుండా, కొత్త గణాంకాలతో సరికొత్తగా అట్లాస్ రూపుదిద్దుకోబోతున్నది. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, గణాంకాలను తగ్గించి, వక్రీకరించి, మసకబార్చి, ప్రజలను ఏమార్చేలా కొత్త నివేదిక రాబోతున్నది. కేవలం ఏడాది పాలనా తీరును వెల్లడించేలా మరో నివేదిక విడుదల చేయాలని సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్లాయి. కేసీఆర్ అభివృద్ధి ఘనతను చెరిపేసి తన చరిత్రను తానే రాసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నది. ఈ మేరకు మరోసారి తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ (అట్లాస్) నివేదిక-2024 విడుదలకు అట్టహాసంగా ఏర్పాట్లు చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ (అట్లాస్) నివేదిక-2024ను గత వారం 2వ పేజీలో



# పవర్ డిమాండ్‌లో ఆల్‌టైమ్ రికార్డు

- గరిష్ఠ డిమాండ్ 16,506 మెగావాట్లు నమోదు
- సర్కారు సన్నద్ధత, కరెంటు కోతలపై సందేహాలు
- వేసవి విద్యుత్తు సంక్షోభంపై నిపుణుల ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్తు డిమాండ్ రికార్డుస్థాయిలో నమోదైంది. మొదటిసారిగా పీక్ డిమాండ్ 16,506 మెగావాట్లు దాటింది. ఫిబ్రవరి 25న ఉదయం 8:03 గంటల సమయంలో అత్యధిక డిమాండ్ 16,506 మెగావాట్లు నమోదైందని అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు ఇదే రికార్డు అని తెలిపారు. ఈ నెల 21న మధ్యాహ్నం 12 గంటల్లో గరిష్ఠ డిమాండ్ 16,412 మెగావాట్లు 6వ పేజీలో



కేటీఆర్ న్యాయసహాయంతో తనపై పెట్టిన కేసులో బెయిల్ పొంది, బుధవారం మహాశివరాత్రి వేళ ఇంటికి చేరిన జిల్లెల్ల రైతు అబ్బాడి రాజిరెడ్డిని పట్టుకుని రోదిస్తున్న భార్య లత

# పండుగ పూట ఇంటికి చేరిన రైతు

- బెయిల్‌పై విడుదలైన అబ్బాడి రాజిరెడ్డి
- కుటుంబసభ్యులను కలుసుకొని భావోద్వేగం
- అసైన్డ్ పట్టా అభియోగాలతో గతవారం అరెస్ట్
- కేటీఆర్ ప్రత్యేక చొరవతో న్యాయపోరాటం

*సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 26: అసైన్డ్ భూమి పట్టా చేసుకుంటున్నారన్న అధికారుల అభియోగాలతో అరెస్టయిన సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన రైతు అబ్బాడి రాజిరెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక చొరవతో న్యాయపోరాటం చేసిన రైతు ఐదు రోజులు తర్వాత బుధవారం శివరాత్రి పండుగ పూట ఇంటికి చేరుకున్నాడు. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల గ్రామానికి చెందిన అబ్బాడి నారాయణరెడ్డి, బాలవ్వ దంపతులకు అదే గ్రామంలో సర్వే నంబర్ 1173/1లో మూడెకరాలు పట్టాభూమి ఉంది. ఈ క్రమంలో తమ పొలానికి ఆనుకుని ఉన్న 30 గుంటల భూమి (సర్వేనంబర్ 1183/4/1/1)ని రైతు దంతె మల్లయ్య వద్ద 50 ఏండ్ల క్రితం కొనుగోలు చేశారు. పట్టా చేసుకోకుండానే సాగు చేసుకుంటూ వచ్చారు. కొన్నేండ్ల క్రితమే* 5వ పేజీలో

### నేడు ఎమ్మెల్సీ పోలింగ్

రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో 75 మంది అభ్యర్థులు › 7

మొత్తం 973 పోలింగ్ కేంద్రాలు

### డీలిమిటేషన్‌తో దక్షిణాదికి దగా

నియోజకవర్గాల పునర్విభజనతో లోక్‌సభలో భారీగా తగ్గనున్న ప్రాతినిధ్యం › 8

# వేటు భయం.. 'ఫొటో' నాటకం

ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో అనర్హత భయం

- బీఆర్ఎస్ పోరుతో ఫిరాయింపుదార్లలో గుబులు
- అనువైన సాకుల కోసం ఎమ్మెల్యేల వెతుకులాట
- కాంగ్రెస్ ఫ్లెక్సీల్లో తన ఫొటోలపై 'బండ్ల' డ్రామా
- పోలీసులకు ఫిర్యాదు చేసిన గద్వాల ఎమ్మెల్యే
- గతంలో సీఎల్పీ భేటీకి హాజరైన కృష్ణమోహన్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ)/మహబూబ్‌నగర్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మెడపై 'వేటు' కత్తి వేలాడుతున్నదా? ఉప ఎన్నికలు తప్పవనే భయం వారిలో వెంటాడుతున్నదా? అందుకే న్యాయానికి చిక్కకూడదని 'అన్యాయ'దారులు తొక్కుతున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే అంటున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌పై రోజురోజుకు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుండటం, సుప్రీంకోర్టు తమపై అనర్హత వేటు వేస్తుందన్న భయంతో ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నారని ఆయా నియోకవర్గాల్లో జరుగుతున్న పరిణామాలు సూచిస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, 6వ పేజీలో



గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకుల ఫొటోలతో ఏర్పాటైన ఓ ఫ్లెక్సీ

## ఉద్యోగులకు సర్కారు బాకీ 10 వేల కోట్లు

- రాష్ట్రంలోని ఉద్యోగులంతా సర్కారు బాధితులే
- వచ్చే నెలతో ముగియనున్న ఆర్థిక సంవత్సరం
- పెండింగ్ బిల్లుల చెల్లింపు గడువు ముగిసినట్టే
- ప్రభుత్వానికి మళ్లీ బిల్లులు పెట్టుకోవాల్సిందే!

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బిల్లులు భారీగా పేరుకుపోతున్నాయి. జీపీఎఫ్, లీవ్ సరెండర్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఆర్జిత సెలవులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, టీజీఎల్ఐ, గ్రూప్ ఇన్సూరెన్స్ లాంటి బిల్లులు కలిపి మొత్తం రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు ఉద్యోగ సంఘాలు చెప్తున్నాయి. ఇవి కాకుండా సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన మరో రూ.2 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు 10%, యూపీఎస్ ఉద్యోగులకు 14% వాటాను 7వ పేజీలో

ఇప్పటికి రాలిన మట్టిపూలు 436

### అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మెదక్ జిల్లాలో విషాదం › 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 64 | Ex Farm Live Bird kg 75 | Dressed with Skin kg 141 |
| | Retail Live Bird kg 97 | Skin Less kg 160 |

Conditions Apply.

Issued in the interest of consumers


# నేలకరిచిన రియల్టీ

బీఆర్ఎస్ హయాంలో క్రమంగా పెరిగిన స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల ఆదాయం

- రేవంత్ పాలనలో భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్ రాబడి
- ఈ ఏడాది జనవరి ఆదాయం రూ. 5,821 కోట్లే
- క్రితం ఏడాదితో పోలిస్తే రూ.6 వేల కోట్లు తక్కువ
- కాగ్‌కు సమర్పించిన గణాంకాల్లో ప్రభుత్వం వెల్లడి



రియల్ ఎస్టేట్ రంగంలో అన్ని రాష్ట్రాల కన్నా తెలంగాణ పనితీరు చాలా బాగుంది. ఆక్యుపెన్సీ కూడా ఈసారి బాగా పెరిగింది.

\- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నేలకరిచింది. కేసీఆర్ పాలనలో పదేండ్లపాటు జోరు మీదున్న స్థిరాస్తి రంగం ఏడాది నుంచి కుదేలైంది. సాధారణ పరిస్థితికి భిన్నంగా రియల్ రాబడి క్రమంగా తగ్గిపోతున్నది. బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి ఏడాది క్రమంగా పెరిగిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం, రేవంత్‌రెడ్డి పాలనలో క్రమంగా తగ్గుముఖం పడుతున్నది. కాంగ్రెస్ సర్కారు తీసుకున్న హైడ్రా వంటి అనాలోచిత చర్యలతో రియల్ ఆదాయం పడిపోయింది. అమ్మేవారు తప్ప కొనేవారు ఎవరూ లేకపోవడంతో బిజినెస్ మందగించింది. వ్యవసాయ భూములతోపాటు 6వ పేజీలో



### అన్నదాతలపై అధికారుల దౌర్జన్యం › 5

- నిజాంసాగర్ కాలువ నీళ్లు వాడుకున్నారని వేధింపులు
- వ్యవసాయ మోటర్ల నుంచి ఫ్యూజ్‌లు, స్టార్టర్ల తొలగింపు